బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి



హైదరాబాదు రైల్వే స్టేషన్‌లో అవగాహన ర్యాలీ

నాంపల్లి: బాల కార్మికులను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హైదరాబాదు ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కల్పన పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ రైల్వే స్టేషన్‌లో అవగాహన ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన కల్పన మాట్లాడుతూ... బాల కార్మికులను ప్రోత్సహించడం నేరమని చెప్పారు. బాలలను ఎవరూ పనిలో పెట్టుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా ఆమె పోలీసు సిబ్బందితో కలిసి ప్రయాణికులకు కరపత్రాలను పంచిపెట్టారు.

తెలంగాణలో బీజేపీ బలోపేతం



గోల్కొండ: తెలంగాణలో బీజేపీ పటిష్టంగా తయారైందని రానున్న రోజుల్లో ఇది మరింత పలపడుతుందని ఆ పార్టీ మెదక్ ఎంపీ ఎం.రఘునందన్‌రావు అన్నారు. బుధవారం నగరానికి వచ్చిన ఆయనను బీజేపీ నాయకుడు దేవర వంశీ రఘునందన్‌రావును కలిసి అభినందించారు.

విద్యారంగ వ్యాప్తికి కృషి చేయాలి



విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ అందజేస్తున్న కార్పొరేటర్ డాక్టర్ భీశ్వ సురేఖ, హెచ్‌ఎం అర్పిత

అబిడ్స్: విద్యారంగ వ్యాప్తికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేయాలని గన్‌ఫౌండ్రీ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ భీశ్వ సురేఖ డిమాండ్ చేశారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో నేటికి మౌళిక వసతులు లేవన్నారు. బుధవారం అబిడ్స్ చిరాగల్లీలోని చాదర్ ఘాట్ ప్రభుత్వ కుచేస్కూల్‌లో విద్యార్థులకు ఆమె పుస్తకాలు, యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ సురేఖ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. హెచ్‌ఎం. కె.అర్పిత పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయండి



షబ్బీర్ అలీకి మెమోరాండం అందజేస్తున్న మహ్మద్ రహ్మత్‌అలీ తదితరులు

అబిడ్స్: వాణిజ్య పన్నుల శాఖలో గత సంవత్సరం కాలం నుండి పెండింగ్‌లో ఉన్న హైర్ కార్స్ పేమెంట్స్, స్వీపర్లకు రావాల్సిన పాత బకాయిలు విడుదల చేయాలని తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ ఎన్‌జీఓ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ రహ్మత్ అలీ, అసోసియేట్ అధ్యక్షులు హరిప్రసాద్‌లు పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర సలహాదారులు షబ్బీర్‌అలీకి వారు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా మహ్మద్ రహ్మత్ అలీ, హరిప్రసాద్‌లు మాట్లాడుతూ.... సంవత్సర కాలంగా బకాయిలు రాకపోవడంతో వారంతా తీవ్ర ఆవేదనలో ఉన్నారన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్‌అలీ మాట్లాడుతూ..... ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కోశాధికారి దేవులపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మధు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా

– ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్



మజ్లిస్ నాయకులతో ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: కార్వాన్ నియోజకవర్గంలోని ప్రజలందరికి ఎప్పుడు అందుబాటులో ఉంటున్నానని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ అన్నారు. బుధవారం ఆయన టోలిచౌకి మెరాజ్ కాలనీలోని తన కార్యాలయంలో మజ్లిస్ నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా సమస్యల పరిష్కారంపై వారికి దిశానిర్దేశం చేశారు. మజ్లిస్ ప్రజల పార్టీ అని ప్రజా సమస్యల పరిష్కారమే తమ పార్టీ ప్రధాన ఏజెండా అని ఆయన అన్నారు. కార్యక్రమంలో అబ్బాస్‌హుస్సేన్, జహంగీర్‌బేగ్, నజీబ్ తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ బోధన



విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

గోల్కొండ: ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ విద్యాబోధనలకు నిలయాలని గోల్కొండ ప్రభుత్వ తెలుగు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యాపరాల నాగఅనురాధాదేవి అన్నారు. బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆమె గోల్కొండ బడాబజార్‌లోని పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు చేపట్టిన బడిబాట కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తుందని అన్నారు ఉపాధ్యాయులు హేమలత, రాధాదేవి, లక్ష్మారెడ్డి, కవిత, సంధ్యారాణి, స్వాతిప్రియాంక తదితరులున్నారు.

సర్కారు బడుల్లో అరకొర వసతులు

- తొలిరోజు స్వల్ప సంఖ్యలో విద్యార్థుల హాజరు.
- కొన్ని పాఠశాలల్లో పండుగ వాతావరణం
- అపరిశుభ్రతకు నిలయాలుగా మరికొన్ని పాఠశాలలు



మామిడాకుల తోరణాలతో స్వాగతం పలుకుతున్న చాంద్రాయణగుట్ట పాఠశాల

చాంద్రాయణగుట్ట: పాతబస్తీలోని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయి సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారు. 2024–25 విద్యా సంవత్సరం బుధవారం నుంచి ప్రారంభం కావడంతో తొలిరోజు విద్యార్థులు స్వల్ప సంఖ్యలోనే పాఠశాలకు హాజరయ్యారు. వారం రోజుల ముందు నుంచే విద్యాశాఖ బడిబాట కార్యక్రమం చేపట్టినప్పటికీ, పాతబస్తీలో మాత్రం చాలా వరకు ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడంపై పెద్దగా దృష్టి సారించలేదు. పాతబస్తీలోని చార్మినార్, బండ్లగూడ, బహదూర్‌పురా మండలాల పరిధిలో కొన్ని పాఠశాలల్లోనే కొత్తగా పెయింటింగ్‌లు వేసి సదుపాయాలు ఆశించిన స్థాయిలో ఉండగా, చాలా పాఠశాలల్లో అరకొర వసతులతో అపరిశుభ్రమైన వాతావరణం కనిపించింది. తొలిరోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫారం పంపిణీ చేశారు.

కొనసాగుతున్న మనబడి పథకం పనులు.

విద్యార్థులకు అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వ బడులలో సదుపాయాలు కల్పించేందుకు మన బడి పథకం ద్వారా చేపట్టిన పనులు చాలా పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్నాయి. కొన్ని పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయి. మంచినీరు, ప్లంబర్ పనులు, ఎలక్ట్రిషియన్, మూత్రశాలల మరమ్మతులు తదితర పనులు నిర్మాణ దశలో ఉన్నాయి. పాఠశాలలు తెరుచుకునే లోపు ఈ పనులు పూర్తి కావాలని లక్ష్యంగా పెట్టుకున్నా, ఆశించినా స్థాయిలో జరగని పరిస్థితి నెలకొంది.

మామిడాకుల తోరణాలతో స్వాగతం

చాంద్రాయణగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాలల ప్రారంభం సందర్భంగా పండుగ వాతావరణం కనిపించింది. పాఠశాల గేట్, తరగతి గదులకు మామిడాకులతో తోరణాలు కట్టి విద్యార్థులలో ఆనందాన్ని నింపారు. ఈ పాఠశాలలో పదో తరగతి ఫలితాలలో బండ్లగూడ మండలంలోనే ప్రవలిక అనే విద్యార్థిని 9.5 గ్రేడ్ సాధించి టాపర్‌గా నిలిచింది. ఇక ఇదే పాఠశాలలో ప్రస్తుతం పదో తరగతి విద్యనభ్యసిస్తున్న డి.హేమలత అనే విద్యార్థిని జాతీయ స్థాయిలో కబడ్డీలో రాణిస్తుండడం మరో విశేషం. 280 మంది విద్యార్థులతో ఈ పాఠశాల ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడుతుంది.

వేధిస్తున్న సబ్జెక్ట్ టీచర్ల కొరత

మూడు మండలాల పరిధిలోని కొన్ని పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్లు లేని పరిస్థితి నెలకొంది. ఈ కారణంగా అందుబాటులో ఉన్న టీచర్లతోనే ఉన్నతాధికారులు విద్యాబోధన కొనసాగిస్తున్నారు. కొన్నిపాఠశాలలకు క్రీడా మైదానాలు, పీఈటీలు లేకపోవడంతో విద్యార్థులు వ్యాయామానికి కూడా దూరంగా ఉంటున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల నిష్పత్తి సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



తొలిరోజు తరగతి గదుల్లో విద్యార్థులు



పాఠశాలలకు చేరుకున్న డిజిటల్ ప్యానెల్స్

విద్యార్థులు కాలాన్ని వృథా చేయరాదు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్

చార్మినార్: ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు నోట్ బుక్స్,స్కూల్ యూనిఫాంలను ఉచితంగా అందజేయడం అభినందనీయమని యాకుత్‌పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ అన్నారు. ప్రభుత్వం తరపున మంజూరైన పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలను ఆయన బుధవారం ఛావునీ నాదే అలీ బేగ్ ప్రభుత్వ బాలికొన్నత ఉర్దూ పాఠశాల విద్యార్థులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు తమ విలువైన కాలాన్ని వధా చేసుకోకుండా ఉత్తమ ఫలితాల కోసం నిరంతరం చదవాల్సిన అవసరం ఉందన్నారు. డీఈఓ నెహ్రూ బాబు, మజ్లిస్ పార్టీ నాయకులు, న్యాయవాది ఎజాజ్ అలీ ఖురేషితో పాటు హెడ్‌మాస్టర్ అహ్మద్ రఫీ పాల్గొన్నారు.

శ్యాంరావుకు మహానంది అవార్డు



మహానంది అవార్డు అందుకుంటున్న కాశమోని శ్యాంరావు ముదిరాజ్

చార్మినార్: సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పలువురు పేద జంటలకు అధికంగా పెళ్లిళ్లు చేయించిన గ్రేటర్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు, మహాలక్ష్మీ మ్యారేజ్ బ్యూరో ప్రొప్రైటర్ కాశమోనీ శ్యాంరావు ముదిరాజ్‌కు మహానంది అవార్డు దక్కింది. తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రకటించిన ఈ అవార్డును ఆయన నగరంలో జరిగిన సంఘం తతీయ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా శాసన సభ డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, సంఘం అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ తదితరుల చేతుల మీదుగా అందుకున్నారు.

చదివితేనే మంచి భవిష్యత్తు



పుస్తకాలు పంపిణీ చేస్తున్న రాకేష్ జైస్వాల్

సుల్తాన్‌బజార్: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ భవిష్యత్ కోసం ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని బీజేపీ జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ సూచించారు. బుధవారం పాఠశాలలు ప్రారంభం కావడంతో జాంబాగ్ డివిజన్‌లోని పలు పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. జాంబాగ్ డివిజన్‌లోని పలు పాఠశాలల విద్యార్థులకు ఆయా స్కూళ్లలో పుస్తకాల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారని ఆయన తెలిపారు. హెచ్‌ఎం.విజయలక్ష్మీ, నాయకులు శ్రీనివాస్ యాదవ్, అమర్‌సింగ్, సుధీర్, మమతలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

13 నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్

గౌలిపురా: గౌలిపురా మిత్రా క్లబ్‌లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ నెల 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకు పురుషుల తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు ఆర్గనైజింగ్ చైర్మన్, అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు ఎం.మహేందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ కబడ్డీ అసోసియేషన్, హైదరాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సంయుక్తాధ్వర్యంలో ఈ కబడ్డీ టోర్నమెంట్ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటుందన్నారు. ఇందులో పాల్గొనే జట్లు ఈ నెల 13వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోపు రిపోర్ట్ చేయాలన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.60,116, రెండో బహుమతి రూ.40,116, మూడో బహుమతి రూ.15,116, నాలుగో బహుమతి రూ.15,116లు అందజేయనున్నామన్నారు.

పేద విద్యార్థికి ఆర్థికసాయం

గన్‌ఫౌండ్రీ: ఇటీవల విడుదలైన గేట్ ఫలితాలలో జాతీయస్థాయిలో 104వ ర్యాంక్ సాధించిన విద్యార్థిని ఎస్.పల్లవికి తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈ మేరకు బుధవారం సచివాలయంలో హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆమెకు రూ.50 వేల రూపాయల చెక్కును అందజేశారు. హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గైక్వాడ్ తులసిదాస్ పాల్గొన్నారు.

తెల్లరేషన్‌కార్డులు మంజూరు చేయండి

అబిడ్స్: పేద ప్రజల కోసం తెల్ల రేషన్‌కార్డులను మంజూరు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. గత పదేళ్లపాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా తెల్లరేషన్‌కార్డులు మంజూరు చేయలేదన్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోధర రాజనర్సింహాకు వినతిపత్రం అందజేశారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



డాక్టర్ ఉమా శంకర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న గడ్డం జ్ఞానేశ్వర్, కొండూరు గంగాధర్

నాంపల్లి: దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదుర్శులు గడ్డం జ్ఞానేశ్వర్, కొండూరు గంగాధర్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎర్రగడ్డలోని మెంటల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉమా శంకర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. మెంటల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులకు పదోన్నతులు, ఇంక్రిమెంట్లు కల్పించాలని కోరారు. సమస్యలను పరిష్కరించుకుండా పెండింగ్‌లో ఉంచడతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నట్లు వివరించారు. ఉద్యోగుల పదోన్నతుల విషయంలో తాత్సరం తగదని, ఉద్యోగుల హక్కులను కాలరాస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. దీంతో స్పందించిన డాక్టర్ ఉమా శంకర్ త్వరితగతిన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామి ఇచ్చారు. ఉద్యోగులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మెంటల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ సానుకూలంగా స్పందించారని కొండూరు గంగాధర్ పేర్కొన్నారు.

హిందీ భాషీయుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయండి



మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన నిర్మల్‌కుమార్ యాదవ్ తదితరులు

అబిడ్స్: హిందీ భాషీయుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ నిర్మల్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం నగర ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆయన కలిసి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... తెలంగాణ నలుమూలలా దాదాపు 50 లక్షల మంది ఉన్న హిందీ భాషీయుల కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. హిందీ భాషీయులంతా ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ఎంతో కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి హిందీ భాషీయులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అర్జున్‌కుమార్, జయదీప్ సింగ్, దీపక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల కరపత్రం ఆవిష్కరణ



బోనాల ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఆలయ ఈవో ఈ.శ్రీనివాసరాజు.

గోల్కొండ: గోల్కొండ కోట బోనాల ఏర్పాట్లు భారీ ఎత్తున జరుగుతున్నాయని గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళీ ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరాజు అన్నారు. బుధవారం ఆయన అమ్మవార్ల ఆషాఢమాసం బోనాల జాతర ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బోనాల ఏర్పాట్లు భారీ ఎత్తున నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయని అన్నారు. ఇందులో భాగంగానే ఆలయం, ఆలయ పరిసరాలతో పాటు మెట్ల వరకు సీసీ కెమెరాల ఏర్పాటు పూర్తి అయిందని అన్నారు. కార్యక్రమంలో సంఘ సేవకులు ఎస్.రాజువస్తాద్, అమ్మవారి వృత్తిపని సంఘం అధ్యక్షులు బొమ్మల సాయిబాబా పాల్గొన్నారు.







చిన్నారులతో సరదాగా..

గన్‌ఫౌండ్రీలోని హాలియా మోడల్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాలల పునఃప్రారంభం కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి సరదాగా కాసేపు ముచ్చటించి చిన్నారులకు పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు.


చెప్పుల దుకాణంలో అగ్నిప్రమాదం



చెప్పుల దుకాణంలో ఎగిసిపడుతున్న మంటలు

డబీర్‌పురా: పాతబస్తీ పురానీహవేలిలోని ఓ చెప్పుల దుకాణంలో షార్ట్ సర్క్యూట్‌తో బుధవారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పాతబస్తీ పురానీహవేలి సక్సెస్ స్కూల్ సమీపంలోని ఓ చెప్పుల దుకాణంలో బుధవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడటంతో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ సంఘటనలో మంటలు పెద్ద ఎత్తున వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేసి అదుపులోకి తీసుకొచ్చారు. దాదాపు రూ. 15 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు పోలీసులు తెలిపారు.

జూపార్క్‌లో వన్యప్రాణుల దత్తత





జూ అధికారులకు చెక్కును అందజేస్తున్న ఎస్.హీరేమత్





నెహ్రూ జూలాజికల్ పార్కులోని ఏడు వన్యప్రాణులను ఎస్.హీరేమత్ తన 7వ జన్మదినం సందర్భంగా దత్తతకు తీసుకున్నారు. ఆఫ్రికన్ సింహం, (అదిష్ణ), గ్రేట్ ఇండియన్ ఖడ్గమృగం (నంద), మొసలి, గుడ్లగూబ, ఉష్ణపక్షి, తోడేలు, సింహం, తోక గల మకాక్ కోతి అనే 7 జాతుల జంతువుల దత్తతకు సంబంధించి రూ.75 వేల రూపాయాల చెక్కును, డైరెక్టర్ (ఎఫ్ఏసీ), జూ పార్కు క్యూరేటర్ డాక్టర్ ఎస్.సునిల్ హిరేమత్‌కు అందజేశారు.

– బహదూర్‌పురా







